తెలంగాణ హమాలీ వర్కర్ యూనియన్ సమావేశంలో మాట్లాడుతున్న సామ్రాజ్యం

హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

పెద్దపల్లి, మే18: హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి హమాలీ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, కనీస సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ హమాలీ వర్కర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గుంటి సామ్రాజ్యం ప్రభుత్వాన్ని కోరారు. పెద్దపల్లి రైల్వేస్టేషన్ ఆవరణలోని రైల్వే హమాలీ గూడ్స్ ఆఫీసులో శనివారం యూనియన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గోదాములు, రైల్వే గూడ్ షేడ్స్, రైస్‌మిల్లులు, మార్కెట్ యార్డులు, ఐకేపీ సెంటర్లు, వివిధ సంస్థలు, స్థలాలు, ప్రదేశాల్లో పనిచేసే హమాలీ కార్మికులకు భద్రత కరువైందన్నారు. జగిత్యాల, సుల్తానాబాద్, రైల్వే గుడ్‌షెడ్లలో బస్తా రేట్లలో కోతలు పెడుతూ కొందరు కాంట్రాక్టర్లు కార్మికుల పొట్ట కొడుతున్నారని, నిలదీసిన వారిని పనుల నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్‌రెడ్డి, కరీంనగర్ జిల్లా బాధ్యులు మోహన్, పెద్దపల్లి, కరీంనగర్, నిజామాబాద్, మంచిర్యాల, వరంగల్ జిల్లాల హమాలీ సంఘాల నాయకులు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు సత్వరమే పూర్తిచేయాలి

జాతీయ రహదారి నిర్మాణ పనులపై సమీక్షిస్తున్న మంథని ఆర్డీవో హనుమానాయక్

మంథని, మే 18 జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆర్డీవో హనుమానాయక్ ఆదేశించారు. శనివారం సాయంత్రం ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ పెండింగ్ పనులు, భూసేకరణలో పోయే కట్టడాలు, బోర్, బావి, పైపులైన్ అంచనా విలువలు త్వరితగతిన అందించాలన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్లు రాజయ్య, రాంచందర్, సుమన్ ఉన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

పెద్దపల్లి టౌన్, మే 18: అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తక్షణమే మద్దతు ధరకు కోనుగొలు చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ గుమ్మ డి కొమురయ్య డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మా యమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో ఐకేపీ సెంటర్లు ప్రారంభించక పోవడం, కొనుగోలు పక్రియ వేగవంతం చేయకపోవడంతోనే ధాన్యం తడిసిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. సెంటర్లలో టార్పాలిన్లు అందుబాటులో లేకపోవడంతో వడ్లు తడిసిపోయి రైతులకు అపార నష్టం కలిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ మేరకు దొడ్డు, సన్న రకం ధాన్యానికి రూ. 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రైతుబంధు పరిమితిని పెంచాలన్నారు. లేదంటే రైతులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఇక్కడ టీపీఎఫ్ నాయకులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714-All
CHANGE OF NAME
★I, KALAGIRI MOUNIKA, D/o. Kalagiri Bhoomanna, R/o. 2-22/2, Ramajipet, Raikal, Jagityal, TS. I have Changed after Marriage My Name as AILNENI MOUNIKA, W/o. Ailneni Rajkumar.
NT-334204
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

మృతుడి కుటుంబానికి దాసరి ఉష పరామర్శ

పెద్దపల్లిరూరల్, మే 18: పెద్దపల్లి మండలంలోని పాలితం గ్రామానికి చెందిన ఆలేటి భూమయ్య అనే ఆటో డ్రైవర్ శుక్రవారం రాత్రి గ్రామ సమీపంలో ఆటో బోల్తాపడి మరణించాడు. ఆయన కుటుంబాన్ని శనివారం బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష గ్రామానికి వెళ్లి పరామర్శించారు. అండగా ఉంటానని భరోసానిచ్చారు.

వేతనాలను ఖాతాల్లో జమ చేయాలి

గోదావరిఖని, మే 18: సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను ప్రతి నెల 7వ తేదీలోగా బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) నాయకులు యాజమాన్యాన్ని కోరారు. శనివారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్‌లో సింగరేణి డైరెక్టర్ (పా), ఇతర డైరెక్టర్లు ఎన్‌వీకే శ్రీనివాస్, సత్యనారాయణరావు, పీపీజీ వెంకటేశ్వర్‌రెడ్డి, సివిల్ జీఎం సూర్యనారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. సింగరేణి వ్యాప్తంగా ఆయా విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కాంట్రాక్టర్లు రెగ్యులర్‌గా వేతనాలు చెల్లించడం లేదన్నారు. అలాగే గ్రెచ్యూటీ పేరిట విధిస్తున్న పెనాల్టీ సర్క్యులర్‌ను ఎత్తివేయాలని విన్నవించారు. ఇక్కడ నాయకులు మంగీలాల్, ఉప్పల శివరామకృష్ణ, తదితరులు ఉన్నారు.

కుమారుడి జ్ఞాపకార్థం అన్నదానం

కోల్‌సిటీ, మే 18: తమ కుమారుల జయంతులు, వర్ధంతుల రోజు అనాథ పిల్లలకు అన్నదానం చేస్తూ రామిల్ల రామలింగం-మంగళ దంపతులు ఆదర్శంగా నిలుస్తున్నారని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కే.స్వామి, ప్రముఖ కళాకారులు మేజిక్ రాజా కొనియాడారు. వీరు తమ చిన్న కుమారుడు రవీంద్ర కుమార్ మూడేళ్ల క్రితం కరోనాతో మృతి చెందగా శనివారం ఆయన వర్ధంతి సందర్భంగా విఠల్‌నగర్‌లో గల అమ్మ పరివార్ ఆశ్రమంలోని పిల్లలకు, వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శైలజ, రాజేంద్ర కుమార్, జ్యోతి, మహేంద్ర కుమార్, సుప్రియ, వైష్ణవి, విశ్వజిత్, నిత్య సాయి, క్రితిక్, గురుపాదం, చంద్రపాల్, సంస్థ నిర్వాహకులు నాగరాజు, కరణ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ మోసాలను ఎండగడతాం

- లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల గెలుపు ఖాయం
- మాదిగ జేఏసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వాసంపల్లి ఆనంద్‌బాబు

కొప్పుల ఈశ్వర్‌తో ఆనంద్‌బాబు

కోల్‌సిటీ, మే 18: ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని మాదిగ జేఏసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు డా.వాసంపల్లి ఆనంద్‌బాబు అన్నారు. గోదావరిఖనిలో బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను శనివారం కలిసి గెలుపు ధీమా వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలంతా బీఆర్ఎస్ వైపే నిలిచారనీ, కాంగ్రెస్ ఓట్లు చీలడానికి గల కారణం ప్రజల్లో ఉన్న వ్యతిరేకతేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం పోయిందనీ, గత అసెంబ్లీ ఎన్నికల్లో అరచేతిలో స్వర్గం చూపిస్తూ 402 హామీలు ఇవ్వడంతో ప్రజలు నమ్మి ఓటు వేశారని గుర్తు చేశారు. అతి తక్కువ సమయంలోనే ప్రజలు తప్పు చేసినట్లు గుర్తించారన్నారు. మాదిగలకు అన్యాయం చేసిన కాంగ్రెస్‌ను ఓడించేందుకే బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపామని చెప్పారు. ఎన్నికల అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి అడ్రస్ లేకుండా పోయాడని, బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ప్రజల్లోనే ఉన్నాడనీ, ఈ తేడాను ప్రజలు గుర్తించే బీఆర్ఎస్‌కు ఓటు వేశారన్నారు. ఆయన వెంట సీనియర్ నేత పీటీ స్వామి తదితరులు ఉన్నారు.

వడ్ల కొనుగోళ్లను వెంటనే పూర్తిచేయాలి

- పెద్దపల్లి అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్

మార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రంలో శ్యామ్‌ప్రసాద్‌లాల్

పెద్దపల్లి, మే18: జిల్లాలో వడ్ల కొనుగోళ్లను వెంటనే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్ సెంటర్ల నిర్వాహకులకు సూచించారు. శనివారం పెద్దపల్లి మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడి, కొనుగోళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడు తూ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందునా తూకం వేసిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి

- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

వెన్నంపల్లిలో ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

కాల్వశ్రీరాంపూర్, మే18: ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, వ్యవసాయాధికారులకు సూచించారు. అన్నదాతలు అధైర్యపడద్దని..తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. శనివారం కాల్వశ్రీరాంపూర్, వెన్నంపల్లి, మంగపేట, కూనారంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లారీల కొరతలేకుండా చూస్తామని రైతులకు హామీ ఇచ్చారు. తడిసిన ధాన్యాన్ని మిల్లర్లు ఎవరైనా కట్ చేస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇక్కడ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, నాయకులు గాజనవేన సదయ్య, డొనికెన మొగిళి, సాదనవేన కొమురయ్య, శివరామకృష్ణ, ఖలీమోద్దీన్, వెల్తురు రమేశ్, బీసగోని తిరుపతి, రమేశ్, రాజయ్య, రాజమల్లు తదితరులు ఉన్నారు.

విద్యార్థులు క్రీడలపై దృష్టిపెట్టాలి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీవైఎస్‌వో

జూలపల్లి, మే 18: విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా యువజన క్రీడాధికారి సురేశ్ సూచించారు. జూలపల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న వేసవి వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని మాట్లాడారు. భవిష్యత్‌లో విద్యార్థులు, యువతీ, యువకులు క్రీడలతో ఉపాధి, ఉద్యోగావకాశాలు పొందవచ్చని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ పెటా జిల్లా అధ్యక్షుడు వీరన్న, వాలీబాల్ కోచ్ బొమ్మనవేని సతీశ్, సీనియర్ క్రీడాకారులు కొమ్మ సతీశ్ పాల్గొన్నారు.

విదేశీ విద్యానిధికి దరఖాస్తు చేసుకోండి

పెద్దపల్లి, మే18: 2024-25 సంవత్సరానికి పెద్దపల్లి జిల్లాలోని విదేశాల్లో చదివే గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనానికి మే 31లోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డీ జనార్దన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాల్లో మాస్టర్స్ స్థాయి పీహెచ్‌డీ, డాక్టోరల్ రీసెర్చ్ ప్రోగ్రాం చదవాలనుకునే గిరిజన విద్యార్థినీ విద్యార్థులు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. ఎంపికైన వారికి కేంద్ర ప్రభుత్వం ద్వారా స్కాలర్‌షిప్‌లు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అర్హులైన వారు ఈనెల 31లోగా https://overseas. tribal.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

విద్యుత్ అంతరాయం

పెద్దపల్లి, మే18: రంగంపల్లి సబ్ స్టేషన్‌లోని టౌన్ -2 ఫీడర్, గండంకట్ట సబ్ స్టేషన్‌లోని బస్టాండ్ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పెద్దపల్లి ఏడీఈ(ఆపరేషన్) మాటేటి సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రంగంపల్లి, సాయిగార్డెన్, పల్లెవాడ, విష్ణుపురికాలనీ, సురభికాలనీ, ఆదర్శనగర్, శాంతినగర్, హనుమాన్‌నగర్ ఏరియాలో ఆదివారం ఉదయం 8 -11 గంటల వరకు కరెంట్ ఉండదన్నారు.

చికిత్సపొందుతూ యువతి మృతి

కమాన్‌పూర్, మే 18: మండలంలోని సిద్దిపల్లె జీపీ పరిధిలోని బుర్రకాయపల్లికి చెందిన బొడ్డుపల్లి సింధుశ్రీ (19) ఇంట్లో పని చేయడం లేదని తన తల్లి మందలించినందుకు ఈనెల 15న ఉదయం ఇంటి వద్ద గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. వెంటనే ఆమెను చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందింది. తల్లి సరిత ఫిర్యాదు మేరకు ఎస్ఐ రవళి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

21న ఇసుక బహిరంగ వేలం

ముత్తారం, మే 18: మండలం ఖమ్మంపల్లి శివారులోని తాడిచెర్ల శివారులోని బ్రిడ్జి వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 60 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక పట్టుబడ్డది. దీనిని ఈ నెల 21 తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వేలం నిర్వహించనున్నామని ఆర్ఐ శ్రీధర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇసుక విలువ రూ.1,13,400 ఉంటుందని తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ. 5వేలు డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. ఇసుకను దక్కించుకున్నవారు 24 గంటల్లో నగదును చెల్లించాలని కోరారు.

బోరుబావికి మరమ్మతు

మంథని, మే 18: పట్టణంలోని మర్రివాడలో చెడిపోయిన బోర్‌కు శనివారం మరమ్మతులు చేశారు. బోర్ చెడిపోవడంతో వార్డులోని ప్రజలకు నీటి కోసం ఇబ్బందులు పడుతుండగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేశ్‌రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్ వీకే రవి మరమ్మతు చేయించి తాగునీటి సమస్యను తీర్చారు.

బీరన్న ఉత్సవాలు

ఓదెల, మే 18: మండలంలోని కనగర్తిలో కురుమ కుల దైవమైన బీరన్న ఉత్సవాలు శనివారం నుంచి ఘనంగా ప్రారంభమైనాయి. శనివారం లింగాలు తీయుట, గంగ భోనం తీశారు. బీరన్న ఆలయం వరకు సాయంత్రం డప్పుచప్పుళ్లు, నృత్యాలతో తరలివెళ్లారు. గ్రామంలోని కురుమలు ఇంటిల్లిపాది ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కోసం ప్రచారం

ఫర్టిలైజర్‌సిటీ, మే 18: గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన అడ్మిషన్‌పై శనివారం కళాశాల అధ్యాపకులు పట్టణంలో కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టారు. ఇంటర్ పూర్తి చేసిన అభ్యర్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశంతో అనుభవంతులైన అధ్యాపకులతో విద్యా బోధన ఉంటుందన్నారు. ఎన్‌సీసీలో చేరడం ద్వారా ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్‌లో ఉద్యోగ అవకాశాలు లభించనున్నట్లు తెలిపారు. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్ పీ రాజేశ్, అధ్యాపకులు ఉన్నారు.

ఎస్టీపీ ఇంజినీర్ మృతిపై విచారణ చేపట్టాలి

ఆర్జీ-1 జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న కోల్‌మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు

గోదావరిఖని, మే 18: ఎస్టీపీ ఇంజినీర్ శ్రీ కిరిటీ (ఈఅండ్ఎం) మృతిపై విచారణ చేపట్టాలని సింగరేణి కోల్‌మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఇండియా నాయకులు కోరారు. ఈ మేరకు సింగరేణి ఆర్జీ-1 కార్యాలయంలో జీఎం చింతల శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కేవలం పనిబత్తిడి, విజిలెన్స్ అధికారుల విచారణతో కలతచెంది ఆయన మరణించాడని ఆరోపించారు. సుదీర్ఘ కాలం విజిలెన్స్ విభాగంలో పనిచేస్తున్న వారిని వెంటనే బదిలీ చేయాలన్నారు. సంస్థ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న అధికారుల పరిస్థితిని అర్థం చేసుకోకుండా చర్యలు చేపడితే సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతలపై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇక్కడ సింగరేణి ఎస్ఓటూ జీఎం రాంమోహన్, సీఏంఓఏఐ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పొనుగోటి శ్రీనివాస్, ఆర్జీ-1 ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు మల్లేశం, ఉపాధ్యక్షుడు పెరుమాళ్ల శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి మల్లేశ్, సంయుక్త కార్యదర్శి రావుల దామోదర్, అన్వేశ్, చిలుక శ్రీనివాస్, చంద్రశేఖర్, సాంబశి వరావు, కట్ట శ్రీధర్, శ్రావణ్‌కుమార్, హన్మంతారావు ఉన్నారు.

ఘనంగా వాసవీమాత జయంత్యుత్సవాలు

సుల్తానాబాద్: వాసవీమాతకు పూజలు చేస్తున్న మహిళలు

కాల్వశ్రీరాంపూర్, మే18: కాల్వశ్రీరాంపూర్, వెన్నంపల్లి లో వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలను శనివారం ఆర్యవైశ్యులు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి మారేడుపత్రితో లక్ష బిల్వార్చన, మామిడిపండ్లతో అలంకరించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు యాంసాని రాఘవులు, అశోక్, సోమ అంజయ్య, కోటేశ్వర్, సిరంగి రమేశ్, కొల్లూరి శ్రీనివాస్, లక్ష్మన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్, మే 18: సుల్తానాబాద్‌లోని ఆర్యవైశ్య భవన్ ఆవరణలో గల వాసవీ మాత ఆలయంలో శనివారం వాసవి మాత జయంత్యుత్సవాలను గణేశుడి పూజలతో ప్రారంభించారు. అభిషేక, కుంకుమ పూజలు చేశారు. సాయంత్రం పట్టణంలో అంగరంగవైభవం గా శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమం లో పూజారులు చంద్రశేఖర్‌శర్మ, సంతోష్ శర్మ , ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

మంథని, మే 18: స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయంలో వాసవీ మాత జయంతి వేడుకలను భక్తులు శనివారం వైభవంగా నిర్వహించారు. స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో నెల రోజులుగా నిత్యం రాత్రి మూడు గంటల పాటు ప్రత్యేక భజన కార్య క్రమాలను కొనసాగించారు. వేద పండితుల ఆధ్వర్యంలో గర్భాలయంలోని మూల మూర్తికి, ఉత్సవ మూర్తికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు వేదోక్తంగా చేశారు. అమ్మవారికి శాస్త్రోక్తంగా హోమం నిర్వహించి పూర్ణాహుతి ఇచ్చారు. ఆనంతరం అమ్మవారిని ప్రత్యేకంగా పుష్పాలంకరణ చేశారు. ఆనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణతో పాటు అన్నదానం నిర్వహించారు. ప్రత్యేకంగా ఆలంకరించిన రథంపై అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి సాయంత్రం నుంచి రాత్రి వరకు పురవీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు.

అపోహలు వీడి నేత్రదానానికి ముందుకురండి

- నేత్రదాతకు సదాశయ సంస్మరణ సభ
- కుటుంబసభ్యులకు అభినందన పత్రం అందజేత

నేత్రదాత కుటుంబీకులకు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న సభ్యులు

పాలకుర్తి, మే18: ప్రజలు అపోహలు వీడి నేత్రదానానికి ముందుకురావాలని సదాశయ ఫౌండేషన్ బాధ్యులు పిలుపునిచ్చారు. జీడీనగర్‌కు చెందిన తాటిపాముల వెంకటేశ్ ఇటీవల అనారగ్యంతో మృతిచెందగా, ఆయన నేత్రాలను కుటుంబసభ్యులు దానం చేశారు. ఇందుకు గాను శనివారం జీడీనగర్‌లో సదాశయ ఫౌండేషన్ లయన్స్‌క్లబ్ సంయుక్తంగా నేత్రదాత సంస్మరణ సభనిర్వహించారు. ప్రజలకు శరీదానం, నేత్రదానాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాలకుర్తి మండల బా ధ్య లు భీమనపల్లి పృథ్వీరాజ్, జాతీయ కార్యదర్శి భీ ష్మాచారి, అనంతరాములు, వెంకటేశ్ భార్య స్వరూప, కూతురు, అల్లుడు బిల్లసాయి మేఘన, రమేశ్, శంకరయ్య, రమేశ్, చింతికింది భూమయ్య, కనుకయ్య, తాటిపాముల లక్ష్మయ్య, బొడ్డెపెల్లి లక్ష్మణ్, శ్రవణ్‌కుమార్, లింగమూర్తి, నూక రమేశ్, దేవీలక్ష్మీనర్సయ్య, బూర్ల మల్లేశం, వాసు ఉన్నారు.

సింగిల్ విండో కార్యాలయంలో జీలుగ విత్తనాలు

జూలపల్లి, మే 18: మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏవో ప్రత్యూష తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం మండలానికి 196 విత్తన బస్తాలు సరఫరా చేసిందని వెల్లడించారు. ఒక్కో 30 కిలోల విత్తన బస్తాకు రూ. 1116 చెల్లించాలని పేర్కొన్నారు. మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భూసార పరీక్ష.. అన్నదాతకు రక్ష

మట్టి సేకరణపై అవగాహన కల్పిస్తున్న కేవీకే సిబ్బంది

రామగిరి, మే 18: భూసార పరీక్ష అన్నదాతకు రక్ష అని కేవీకే, భూసార పరీక్ష కేంద్రం అధికారి రుద్ర వినాయక్ అన్నారు. మండలంలోని రత్నాపూర్‌లో భూసార పరీక్షకు మట్టి నమూనా సేకరించే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వినాయక్ మాట్లాడుతూ ప్రతి రైతు తమ నేల భూసారాన్ని తెలుసుకొని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలన్నారు. ఎరువుల వాడకంలో అనవసర ఖర్చు లు తగ్గించి భూసారాన్ని కాపాడుకుంటూ అధిక, సుస్థిర దిగుబడులు పొందవచ్చని, భూసార పరీక్షలు చేయడం ద్వారా పోషకాల పరిమాణం కాకుండా భూమిలోని చౌడు, సున్నం శాతంను గుర్తించవచ్చని రైతులు తమ పొలంలో మట్టిని సేకరించి కేవీకేకు పంపించినట్లయితే రైతులకు భూసార పరీక్ష చేసి ఆరోగ్య పత్రాలు అందజేస్తామని తెలిపారు. మట్టి నమూనాలు సేకరించే విధానాలను 8001804016కు కాల్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి ఉన్నారు.

జేఎన్టీయూ కాలేజీలోని స్ట్రాంగ్‌రూంల తనిఖీ

స్ట్రాంగ్‌రూం వద్ద డిప్యూటీ ప్రధాన ఎన్నికల అధికారి మురళీమోహన్‌రావు

రామగిరి, మే 18: ఈవీఎం యంత్రాలను భద్రపర్చిన స్ట్రాం గ్ రూములను రాష్ట్ర డిప్యూటీ ప్రధాన ఎన్నికల అధికారి మురళీ మోహన్‌రావు పరిశీలించారు. శనివారం ఆయన సెంటినరీ కాలనీలో గల జేఎన్టీ యూ కళాశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీతో కలిసి తనిఖీ చేశారు. రామగుండం, మంథని, ధర్మపురి, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి స్ట్రాంగ్ రూములకు వేసిన సీల్‌ను పరిశీలించి రిజిస్టర్‌లో సంతకం చేశారు. జూన్ 4న జరగను న్న ఓట్ల కౌంటింగ్‌కు ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, కెమెరా మానిటరింగ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూంల వద్ద మూడంచెల పటిష్ట భద్రత వ్యవస్థ, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం

హోమంలో కొప్పుల ఈశ్వర్-స్నేహలత దంపతులు

కోల్‌సిటీ, మే 18: గోదావరిఖని జవహర్‌నగర్‌లో గల శ్రీ జయదుర్గాదేవి ఆలయ ఏకాదశ వార్షికోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్-స్నేహలత దంపతుల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం కొప్పుల దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ సన్నిధిలో లోక కల్యాణార్థం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక హోమం చేశారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు

మంథని, మే 18: పట్టణంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలను శనివారం